40)ఝుంఝూటి

ప॥ చూడవమ్మ యశోదమ్మ । వాడ వాడల వరదలివిగో ॥

చ॥ పొంచి పులివాలు పెరుగు । మించు మించు మీగడలు ।
వంచి వారలు వట్టిన । కంచపుటుట్ల కాగులివో ॥

చ॥ పేరీ బేరని నేతులు । చూరల వెన్నల జున్నలును ।
ఆరగించి యట నగుబాళ్ళు । పారవేసిన బానలివిగో ॥

చ॥ తెల్లని కను దీగల సోగల । చల్ల లమ్మేటి జవ్వనుల ।
చెల్లినట్లనె శ్రీవేంకటపతి । కొల్లలాడిన గురుతు లివిగో ॥